గెలిపిస్తే మరింత అభివృద్ధి

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో అన్నివర్గాలకు న్యాయం
- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చేవెళ్ల, షాదనగర్ నియోజకవర్గాల్లో జోరుగా గులాబీ శ్రేణులు ప్రచారం

చేవెళ్లటౌన్: చేవెళ్లలో బజ్జీలు తీస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్, అక్టోబర్ 19 : మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని, సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రతిపక్ష పార్టీల్లో వణుకు మెదలైందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గులాబీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి వృద్ధులను కలిసి పింఛన్లు వస్తున్నాయా? లేదా? తదితర విషయాలను తెలు సుకున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. కాంగెస్ ఆరు గ్యారంటీలు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో కొట్టుకుపోయాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

ప్రచార ఖర్చులకు రూ.51,116 విరాళం

చేవెళ్ల గ్రామానికి చెందిన దండు మల్లమ్మ భర్త పెంటయ్య బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్యకు ఎన్నికల ఖర్చు కోసం రూ.51,116ల చెక్కును విరాళంగా ప్రచారంలో అందజేశారు. దీంతో దండు మల్లమ్మ, పెంటయ్యలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో చేవెళ్ల డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణా రెడ్డి, ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ మాలతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకటరంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, ముడిమ్యాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎర్ర మల్లేశ్, సర్పంచ్‌లు మాణిక్య రెడ్డి, శంకర్, డైరెక్టర్లు పామెన వెంకటేశ్, కృష్ణ, ఫయాజ్, సాయి నాథ్, నాయకులు కృష్ణారెడ్డి, తిరుపతి రెడ్డి, సత్తి, సాయి కుమార్‌రెడ్డి, శేఖర్, నరేందర్ పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

షాద్‌నగర్ : ఎన్నికల ప్రచారంలో కారు జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నది. ఎన్నికల హామీలు, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి వంటి అంశాలను ఓటర్లకు వివరిస్తూ తమ దైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. గురువారం షాద్‌నగర్ మున్సిపాలిటీలోని రతన్ కాలనీ, పటేల్ రోడ్డు, వినాయక గంజ్, నెహ్రూనగర్, చటాన్‌పల్లి, రాంనగర్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించి కారు గుర్తు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ సంపూర్ణ సహకారంతో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని వివరించారు. షాద్‌నగర్ పట్టణంలోని మెయిన్ రోడ్డు అభివృద్ధి, ఎల్ఈడీ విద్యుత్ దీపాల ఏర్పాటు, అన్ని కాలనీల్లో అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణాలు, వన నర్సరీలు, పారిశుధ్య నిర్వహణకు వాహనాల ఏర్పాటు, ఇంటింటికీ మంచి నీటి సౌకర్యం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్. నటరాజన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, కౌన్సిలర్లు జీటీ శ్రీనివాసులు, వెంకట్రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బచ్చలి నర్సింహ, సర్వర్ పాషా, ఈశ్వర్‌కాలనీ రాజు, నాయకులు చీపిరి రవియాదవ్, పిన మోని గోపాల్, అశోక్‌యాదవ్, చెన్నయ్య, ఆయా కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నందిగామ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజల నుంచి బీఆర్ఎస్ పార్టీకి అపూర్వ స్పందన వస్తున్నదని, ఎమ్మెల్యే భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని వారు అన్నారు.

గెలుపు కోసం గుల్బర్గాలో ప్రార్థన

నందిగామ : షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందాలని నందిగామ పీఏసీఎస్ డైరెక్టర్ రాంబాబు కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా లోని బందే నవాజ్ దర్గాలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అభివృద్ధిని వివరించి ఓటు అడగాలి

మొయినాబాద్ : పేద ప్రజలకు కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓటు అడగాలని జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలో ఎన్నికలకు సమాయత్తం అవ్వడానికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల మేలు కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు పడ్డ కష్టాలను మరువరన్నారు. అభ్యర్థి గెలుపు కోసం అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జయవంత్, సుధాకర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నర్సింహాగౌడ్, మాజీ ఎంపీటీసీ మాణిక్‌రెడ్డి, వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, అజీజ్‌నగర్ గ్రామ అధ్యక్షుడు డేవిడ్, చిలుకూరు గ్రామ అధ్యక్షుడు రాంచందర్, బాకారం గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింహ, వార్డు సభ్యుడు వెంకటేశ్, నాయకులు సునీల్‌కుమార్, రవియాదవ్, శ్రీశైలం, దర్గ రాజు, మాణిక్యం, చెన్నారెడ్డి, యాదగిరిచారి, షాబాద్ దర్శన్, మిట్టు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ : అప్పారెడ్డిగూడలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



షాద్‌నగర్ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మొయినాబాద్‌లోని అజీజ్‌నగర్ గ్రామంలో పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించిన నేతలు

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

శంకర్‌పల్లి, అక్టోబర్ 19 : పోలీసులు వాహనాల తనిఖీల్లో నిర్లక్ష్యం వహించరాదని రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీడీఎల్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరైన పత్రాలు లేకుండా 50 వేలకు మించి నగదును తరలిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనాల్లో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి వస్తువులను తరలిస్తే సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో నార్సింగ్ ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ వినాయకరెడ్డి, డీఐ నాగరాజు, ఎస్ఐలు సంతోష్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం

షాబాద్, అక్టోబర్ 19: చేవెళ్లలో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ శ్రేణులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం జరుగుతుందన్నారు. సమావేశానికి బీఆర్ఎస్ చేవెళ్ల ఇన్‌చార్జి, ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు హాజరవుతున్నారన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.

నేడు ప్రచార జయభేరి సభ

ఆమనగల్లు : అసెంబ్లీ జయభేరి సభను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు అర్జున్‌రావు, నేనావత్ పత్యానాయక్ అన్నారు. పట్టణంలోని లక్ష్మీ గార్డెన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు సాయిబాబా దేవాలయం దగ్గర సభ ప్రారంభమవుతుందని తెలిపారు. అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సయ్యద్ ఖలీల్, చుక్క నిరంజన్ గౌడ్ పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో

అబ్దుల్లాపూర్ మెట్టు : అబ్దుల్లాపూర్ మెట్ మండల బీఆర్ఎస్ బూత్‌స్థాయి ఇన్‌చార్జీల సమావేశాన్ని శుక్రవారం వైఎల్ఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు కొత్త కిషన్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి తీగల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బూత్ స్థాయి ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు తప్పని సరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు, తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, మన్‌సాన్‌పల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్దగల ఎ) సర్వే నం. 326/AA2/1లోని ఎ.1-11 గుంటలు మరియు బి) సర్వే నం. 326/AA/1లోని ఎ. 1-10 గుంటలు, మొత్తం విస్తీర్ణం ఎ. 2-21 గుంటల మొత్తం వ్యవసాయ భూమి కలిగిన స్థిరాస్తిని ఎం. వెంకటేష్ తండ్రి లేటు చెన్నయ్య మరియు ఎం. మల్లేష్ తండ్రి లేటు చెన్నయ్య నుండి కొనుగోలు చేయుటకు ఆసక్తికలిగి వున్నారు. షెడ్యూల్ ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: రోడ్, దక్షిణం: బోగని జంగయ్య భూమి, తూర్పు: రోడ్, పడమర: బోగని యాదయ్య భూమి. ఎవరైనా వ్యక్తికి పై ఆస్తి లేదా దానిలోని ఏదేని భాగానికి సంబంధించి ఏవిధమైన స్వభావంగల ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్ లేదా ప్రయోజనం లేదా పై వ్యవహారానికి అభ్యంతరాలు ఉంటే ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోగా మద్దతు డాక్యుమెంట్లతో దిగువ సంతకందారుకు తమ అభ్యంతరాలు దాఖలు చేయవలసిందిగా సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ఎట్టి అభ్యంతరాలు అందనట్లయితే ఎవరైనా వ్యక్తి/ వ్యక్తులకు షెడ్యూల్ ఆస్తిపై ఏదైనా హక్కు, టైటిల్, క్లెయిమ్ లేదా ప్రయోజనం లేదని భావించబడుతుంది మరియు షెడ్యూల్ ఆస్తిపైగల అన్ని హక్కులు, టైటిల్, క్లెయిమ్‌లు మరియు ప్రయోజనాలు రద్దుచేసుకున్నట్లుగా భావించబడును

సం/- N.V. సుమంత్, అడ్వకేట్
ఇండస్ లా ఫర్మ్
6-3-533-535, విల్లా నం.7,
పావని విల్లాస్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట,
హైదరాబాద్-500082. ఫోన్: 9849265550

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CHEVELLA: RANGA REDDY DISTRICT: AT: CHEVELLA
I.A.No. 1393 of 2023
IN
O.S.No. 685 of 2022

Between:
1. Smt. M.Yadamma (Represented by their GPA. Mr. Yerupula Rajkhanna)
...Petitioner/Plaintiff
AND
1.Smt. Durgapu Prabhamma & Others
...Respondants/Defendants

To,
The defendant No.5
1. V. Srinivas S/o. Narayana, aged about 42 years, Occ: Agriculture, R/o. H.No. 2-116, Shankerpally Village & Mandal, Ranga Reddy Dist.501203.

NOTICE

Please take notice that the Plaintiff have filed the above suit for partition and separate Possession against the defendants here in before the Hon'ble Court of Junior Civil Judge Chevella and the same coming for appearance of the above defendant No.5 and it is posted on 31/10/2023 by the Hon'ble Court for your appearance, therefore you appeared before the Hon'ble Court through personally or through authorized Counsel, otherwise the matter will be adjudicated in due process of Law.
Hence This Notice

//BY ORDER OF THE COURT//
Sd/- T.Balakrishnaiah, Advocate
Plot No. 33 & 34, Yadavamithra Colony, Muncipal Office Road, Bandlaguda Jagir, Muncipal, Corporation, R.R. District-500086.